03 page 11_03 page 11.qxd 10-07-2026 PM 10:48 Page 1

అధికారులు.. ప్రజలను గౌరవించాలి

– ఎమ్మెల్యే భ్రమిన్కు 61 వినతులు

పాములపాడు, జూలై 10, ప్రభాతవార్త: ప్రజలు సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చినప్పుడు కొంతమంది అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నారని వారి వ్యవహారశైలిని మారు చ్చికొని ప్రజలను గౌరవించి వారి పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యల పరిష్కారదిశగా పనిచేయాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం నందు ఎమ్మెల్యే గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి వివిధ సమస్యలతో కూడిన 61 వినతులు ఎమ్మెల్యే దృష్టికి వచ్చాయి. వాటిలో కొన్ని కృష్ణారావు పేటలో స్మశానవాటికకు దారి చూపించాలని టీడీపీ నాయకులు రామప్పస్వ. సన్నీ ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. తుమ్మబాలుంటలో శ్మశాన వాటికకు సంబంధించి సర్వేనం. 474లో వున్న పొలం ఆక్రమణకు గురయిందని తన వినతుంపై పలుమార్లు తహశీల్దారుకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని టీడీపీ నాయకులు వెంకట్టేశ్వరరెడ్డి ఎమ్మెల్యేకు తెలిపారు. రుద్రవరం గ్రామంలో జాతీయ రహదారి 340-సీ నిర్మాణం పూర్తి అయినప్పటికీ గ్రామానికి ఒకవైపు సర్వేరు రోడ్డు నిర్మించలేదని గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ సర్పంచ్ రామస్వామి ఎమ్మెల్యేకు తెలిపారు. పాములపాడు గ్రామానికి చెందిన మహమ్మద్ హుసేన్ జాతీయ రహదారిలో భూమి కోల్పోయినప్పటికీ నేటికి పరిహారం అందలేదని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కృష్ణా నగర్ గ్రామానికి సిద్దయ్య అనే వ్యక్తి స్వాధీన పత్రిత సర్వేనం లజా 25 వేల రూపాయలు నాతో ఖర్చుచేయించి పంచాయితీ కార్యదర్శి నాకు ఇవ్వటికి డబ్బులు వెల్లింపలేదని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. పాములపాడు మహిళా బీజీకే రాండ్ పథకం కింద ఉపాధిహామీలు కల్పించాలని వచ్చాలు లేక జీవనోపాధి ఇబ్బందిగా ఉందని కొంతమంది మహిళలు ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చారు. మిట్టకందాల గ్రామంలో రైతులు త్రిపెసి కరింబు ఇవ్వాలని జిల్లా మానిటరింగ్ కమిటీ మెంబరు (టీడీపీ) లింగాల నాగరాజు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కృష్ణానగర్ సిద్దయ్యకు తక్షణమే డబ్బులు వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఇస్సాల గ్రామంలో 6 సర్వేర్లు అధికారుల ఫిర్యాదులు వస్తున్నాయని సమస్యలు పరిష్కరించాలని రెవిన్యూ అధికారులకు ఆదేశించారు.

పాములపాడు నుండి నాగంపల్లి వరకు బీటీరోడ్డు మంజూరు అయిందని ఆ విషయంలో ఎలాంటి ఆలోచనా చెందాల్సిన అవసరం లేదన్నారు. అధికారులు నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై జవాబుదారితనంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు చంద్రశేఖర్, తహశీల్దార్ సుభద్రమ్మ. టీడీపీ మండల కన్వీనర్ రవింద్రనాథ్‌రెడ్డి. సీనియర్ నాయకులు హరినాథ్‌రెడ్డి, సొసైటి వైస్చైర్మన్ గోవిందు, లక్ష్మీకాంతారెడ్డి. జనార్దనరెడ్డి. నాయకులు వెంకట్టేశ్వరరావు, వెంకట్టేశ్వరరెడ్డి. శివశంకరస్వామి, రామ చాదరి, రామకృష్ణ, సన్నీ. పూసల కృష్ణయ్య, బాల మల్లికార్జునరెడ్డి. ఆర్ నుడేమ్, కరీం బాష, నరేరమూర్, లింగస్వామి, వినయ్‌కుమార్, ఆదిరెడ్డి వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంపై మండిపడిన జీసివై పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్

– నీటి ముంపు భాధితులను ఆదుకుంటూ – నీటి ముంపు భాధితులకు సంఘీభావం

నందికొట్కూర్,జూలై 10,ప్రభాతవార్త: తమకు న్యాయంగా రావలసిన ఉద్యోగాల కోసం 107 రోజులుగా శ్రీశైలం నీటిముంపు భాధితులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని జీసివై జాతీయ పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ మండిపడ్డారు. శుక్రవారం పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం రాష్ట్రానికి 98 జీహో ద్వారా ఉద్యోగాలు కల్పించాలని నీటిముంపు భాధితులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు చేస్తున్న శిబిరం వద్దకు చేరుకొని ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు శ్రీశైలం ప్రాజెక్టు కోసం సర్వస్వాన్ని కోల్పోయిన వారిని పునరావాసాలలో ఆదుకునేందుకు 40 సంవత్సరాలు అయిన ఇంకా వారికి ఉద్యోగాలు ఇవ్వక పోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 1986లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి రామారావు భాధితులను ఆదుకునేందుకు 98 జీహో ఇచ్చారని, రాయలసీమ నాయకులు ముఖ్యమంత్రులు అయిన నీలికి న్యాయం జరగలేదని, నాలాగే సాక్షి ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబునాయుడు హామీలు ఇవ్వడమే తప్ప చేసింది శూన్యమని, ఒక్కల ఉద్యోగాలు తొమ్మన్నామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే నారా లోకేష్ నీటి ముంపు భాధితులు కనపడడం లేదా డిప్యూటీ సీ.ఎం. పవన్ కళ్యాణ్ ఏమి చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అధికారం లోకి వచ్చే కూటమి నాయకులు ఎన్నికలలో నీటిముంపు భాధితులకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని, భాధితులు ఎలాంటి మంచి ప్రాజెక్టు తీసుకున్నారని ఇంకా ఘోరం జరగక ముందే కూటమి ప్రభుత్వం కళ్ళు తెరవాలని లేని పక్షంలో జీసివై పార్టీ నీటిముంపు భాధితులకు అండగా నిలుస్తామని ఆయన తెలిపారు. నీటి ముంపు భాధితులకు అర్హత సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నీటిముంపు సంఘం నాయకులు ఆదుకున్న, ప్రజా సంఘాల నాయకులు వి.రమణారావుమూర్తి, పిక్కిళ్లి వెంకట్టేశ్వర్లు, శేఖర్‌నాయుడు, బెస్తరాజు, వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో మహిళలు, ముంపు భాధితులు పాల్గొన్నారు.

తాగు నీటి ఎద్దడిపై పంచాయతీ కార్యాలయంను ముట్టడించిన మహిళలు

కోడుమూరు,జూలై 10,ప్రభాతవార్త : తాగు నీటి ఎద్దడితో అల్లాడి పోతున్నామని కోరుతూ శుక్రవారం కోడుమూరు మేజర్ గ్రామ పంచాయితీలోని దిన్నదేయ్య వీధికి చెందిన మహిళలు పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు. తమ కాలనీకి వారానికోరోజు కూడా మంచి నీటి సరఫరా కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతే గాక ఇక్కడున్న అన్ని బోట్ల ప్రైవేట్ కొళాయిలే ఉన్నాయని కానీ పబ్లిక్ కొళాయిలు లేవని అందుకే తమకు తాగు నీటి కోసం తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నామనగా. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులు తమ కాలనీని స్వయంగా వచ్చి పరిశీంచాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన ఎంపీడీవో ఎ.సి రాముడు తాగు నీటి ఇబ్బందులపై వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ వేలకొన్న తీవ్ర మంచి నీటి సమస్య వ్యాప్తి జిల్లా కెడిసిసి బ్యాంకు చైర్మన్ డి.నిష్టుపర్దన్‌రెడ్డి.కోడుమూరు ఆనన సభ్యులు బొగ్గుల దస్తగిరిలు వారెవరో ఇక్కడి దాహార్తిని స్పందించి గాజులపల్లి ప్రాజెక్టు నుంచి కోడుమూరు హంద్రీ నదికి నీటి మళ్లింపు చేశారని ఈ నీటితో ప్రజల దాహార్తిని తీర్చే అవకాశాలు ఏర్పడ్డాయిని చెప్పారు. అంతే గాక చిన్న బోయ వీధిని సందర్శించి తాగు నీటి ఎద్దడి లేకుండా చూస్తానని చెప్పారు. ఇక్కడి ప్రజల అవసరం మేరకు వెంటనే బక్కిణి కొళాయిని ఏర్పాటు చేస్తానని హామిద్రారు. పంచాయితీ పరిధిలో ఉన్న నుంచి నీటి సరఫాల కింద పని చేసే వాటర్ సిబ్బంది పని విధానంలో ఏ మాత్రం నిర్లక్ష్యం సహించిదా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులను కలిసిన వారిలో టీడీపీ నాయకులు ఎల్లప్ప నాయుడు,టీలర్ క్రిష్ణలు ఉన్నారు.

ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఎం.ఈ.ఓ.

నంద్యాల హాస్పటల్,జూలై 10,ప్రభాతవార్త: నట్టణంలోని సాధిక్ నగర్‌లో గల ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి ఎస్.బ్రహ్మాం నాయక్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన దొర్స్ సీతమ్మమధ్యాన్నపై భోజన పథకం ద్వారా అందుతున్న ఆహారాన్ని ఆయన పరిశీలించి నభ్యమాన్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చిన్నారులకు నాణ్యమైన ఆహారాన్ని, మెను ప్రకారం ఇవ్వాలన్నారు. అదే విధంగా పిల్లలకు అంధించిన యూనిఫారం, పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగ్‌లు తీసుకున్నారా లేదా అని ఆడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు క్రమక్రమంతో కూడిన విద్యను అంధించాలని ఆయన కోరారు. నాణ్యతలో ఏర్పైన పొరపాట్లు జరిగితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిరిజన పాఠశాలలో విద్యార్థులను సంఖ్యను పెంచాలి

– మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

కొత్తపల్లి, జూలై 10, ప్రభాతవార్త: గిరిజన పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను మెరుగుపరచాలని మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా పరిషత్ చైర్మన్ యర్రబోతుల పాపిరెడ్డి సూచించారు. ఆయన శుక్రవారం మండల పరిధిలోని శివపురం గూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలను కొత్తపల్లి జడ్పీటీసీ సభ్యురాలు సోమల సుధాకర్‌రెడ్డితో కలిసి సందర్శించారు. ముందుగా ఆయన తరగతి గదులను, విద్యార్థి వసతిగృహం, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండని విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. ఆశ్రమ పాఠశాల వసతి గృహంలోని విద్యార్థులకు మెను ప్రకారం భోజనాలు అందించాలన్నారు. గిరిజనులకు ఆధార్, రేషన్ వంటి ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గిరిజన విద్యార్థులు సౌకూలకంగా అభ్యసించి అభివృద్ధి చెందేందుకు విద్య ఎంతో ఉపయోగపడుతుందని చదువు ద్వారానూ గిరిజనులు అభివృద్ధి చెందుతాన్నారు. మండలంలో గిరిజనగూడెలు ఎక్కువగా ఉన్నాయని విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కొరవడుపాలనాన్నారు. గిరిజనులు సర్లైన గృహాలు లేక పూరి గుడిసెల్లో జీవనం సాగిస్తున్నారని కొన్ని గిరిజనగూడెలలో గృహ నిర్మాణాలు మధ్యలో నిలిచిపోవడం వంటి సమస్యలున్నాయని వాటిని అధికారులు పరిష్కరించేందుకు కృషిచేయాలన్నారు. కొలుపుభారతి అమ్మవారికి విశేష పూజలు: సకలసృష్టి క్షేమమైన కొలుపుభారతి అలయానికి చేరుకొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. సమీపంలో వున్న సప్తకాలాయం దర్శించుకొని సప్తనది సంగమ ప్రాంతంలో సంగమేశ్వర ఆలయంలో సంగమేశ్వరునికి కృష్ణాజలాలలో జలాభిషేకం, కుంకుమార్చన, మహామంగళహారతి పూజలు నిర్వహించారు. అనంతరం సిద్ధేశ్వర సమీపంలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలను కలుపుతూ కృష్ణానదిపై నిర్మిస్తున్న బ్రాంగికి వంతెన ప్రదేశాన్ని సందర్శించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి నాగరాజు, ఆయా మండల జడ్పీటీసీలు శివశంకర్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి. దివ్య, రంగనాథ్‌గౌడ్, శంకరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల యాజమన్యాలు నిబంధనలు పాటించాలి

గూడూరు,జూలై 10,ప్రభాతవార్త : గూడూరు పట్టణంలో ఉన్న ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను పాటించక పోతే చర్యలు తీసుకుంటామని మండల విద్యాధికారి సుబేలమ్మ హెచ్చరించారు. శుక్రవారం ఆమె స్థానిక జ్యోతి స్కూల్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల యాజమాన్యంతో మాట్లాడారు. ప్రతి రోజు పాఠశాలకు విద్యార్థులను తీసుకువచ్చే సూ ల్ బస్సు డ్రైవర్లు ఏ మాత్రం అజాగ్రత్త కానీ, జబ్బులకు పెట్టిడం కానీ చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులను కొట్టారాదని ఎవరైన విద్యార్థులను బాదలు పెట్టిగా కూడా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం జ్యోతి పాఠశాల కరస్పాండెంటు మాట్లాడుతూ గ్రామంలో తమ పాఠశాలను 30 ఏళ్ల నుంచి నిర్వహిస్తున్నామని, ఏనాడు ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకుంటున్నామన్నారు. ఈ విషయంపై కూడా వెంటనే తాము స్కూల్ బస్సు డ్రైవర్లు,భోధకుల నిర్వాహకులై తగు చర్యలు తీసుకుంటామని ఎంబడోకు మిన్నవినియుకున్నారు.

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు

కర్నూలు సీటీ జూలై 10 ప్రభాతవార్త: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా "పిల్లల మధ్య సర్లైన వ్యవహార పాటిద్దాం – ఆరోగ్యకరమైన, ఆనందకరమైన కుటుంబాన్ని నిర్మిద్దాం" అనే నినాదంతో జూలై 11 నుంచి 18 వరకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ భాస్కర్ తెలిపారు. ఇద్దరు పిల్లల మధ్య కనీసం మూడు సంవత్సరాల వ్యవధి తండ్రేల కుటుంబ నియంత్రణ పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. భాయా మాత్రలు, సీజీఎయాసీజీ, అంతర ఇంజెక్షన్లు, నిరోధ్ వంటి తాత్కాలిక కుటుంబ నియంత్రణ సాధనాల వినియోగాన్ని ప్రచారం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్త్రీశిక్షిత అధికారి హేమసుందరం, మాస్ మీడియా అధికారి ప్రకాష్ రాజ్, ప్రొజెక్షన్స్ ఖలీల్ పాల్గొన్నారు.

ఓటర్ సర్వే పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు

– స్పెషల్ ఆబ్సర్ రాజాశ్వర్థిరెడ్డి

హాలహర్వి, జూలై 10, ప్రభాతవార్త: ఎస్ఐఆర్ ఓటర్ సర్వే పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్పెషల్ ఆబ్సర్వర్ రాజాశ్వర్థిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గొళ్ళం, దిందతకుంట, హాలహర్వి గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఎస్ఐఆర్ ఓటర్‌సర్వేను పరిశీలించారు. దేగాలంతం చేయాలని బీఎల్‌వోలు, అధికారులతో మాట్లాడారు. ఓటర్ (ఎస్ఐఆర్) సర్వే పట్ల ఓటర్ల స్పాందనలను గుర్తించాలన్నారు. ఓటర్ జాబితాలో పేర్లు, ఫోటోలు తప్పులను సరి చేసి ఓటర్‌జాబితా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ఓటర్ సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. బీఎల్‌వోలు ఇంటింటికీ తిరిగి ఓటర్ సర్వేను పకడ్డంగా నిర్వహించాలని ఆదేశించారు. ఒక వ్యక్తి ఇతర రాష్ట్రాల్లో, ఇతర జిల్లాల్లో రెండు చోట్ల ఓటరుపేర్లు ఉంటే ఓటర్ జాబితాలో వారి పేర్లను తొలగించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండలంలోని 80 శాతం ఎస్ఐఆర్ ఓటర్ సర్వే పూర్తి అయినట్లు ఆయన తెలిపారు. మూడు రోజుల్లో ఓటర్ సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్ సర్వేలో బీఎల్‌వోలు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు వరలక్ష్మి, తహసీల్దార్ ఓంకారేశ్వరప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీనారాయణ, వీఆర్వోలు లింగప్ప, రామచేంద్రప్రసాద్, తిప్పన్న, పీటీవో, పందాయితీ కార్యదర్శులు వివిధ, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

సహకార రాజీ పరిష్కార పతకాన్ని సద్వినియోగం చేసుకోండి

తుగ్గలి,జూలై 10,ప్రభాతవార్త: సహకార రంగంలో ఋణఖాతాలలో ఉన్న కుటుంబాలకు ఊరటనిచ్చేందుకు ప్రభుత్వం అంధిస్తున్న సహకార రాజీ పరిష్కార పథకాన్ని అర్హులైన లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని మాలెత్త ప్రాథమిక వ్యవసాయ సహకార సహకార పరపతి సంఘం చైర్మన్ వై.వి.ప్రభాకర్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా ఋణాలు పొంది, ఘరరక్షణకాక మరణించిన ఋణ గ్రహీతలు బాధపడకుండా ఈ పథకం వర్తిస్తుందని ఆయన తెలిపారు. ఈ పథకాన్ని గతంలో నిర్ణయించిన గడువులోగా అర్హులైన వారందరూ ప్రయోజనాన్ని పొందలేక పోయారని, ఈ విషయాన్ని గమనించిన ఉన్నతాధికారులు మానవతా దృక్పథంతో గడువును సెప్టెంబరు 30 వరకు పొడిగించినట్లు ఆయన వెల్లడించారు. మరణించిన ఋణ గ్రహీత కుటుంబాలపై అక్కర భారం ఉగ్గించేందుకు ఈ పథకం ఒక సువర్ణావకాశమని తెలిపారు. ఈ పథకాన్ని పొందేందుకు మరణ దృవీకరణ పత్రంతో పాటు కుటుంబ సభ్యుల ఆధారాలతో వచ్చి రుణాలను చెల్లించాలని తెలిపారు. చిరని నిబంధన వరకు నేటి మాదకుండా గడువు ముగిసేలోగా అర్హులైన ప్రతి కుటుంబం ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని రుణ విముక్తులు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రాచపల్లి శ్రీనివాసులు, బొందిమడుగుల మోహన్, సీఈఓ. రాంమోహన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ ఐ ఆర్ సర్వే 76 పూర్తి ..!

: మరో బదు రోజుల్లో 100 పూర్తి చేయాలి: తాసిల్దార్ వలి భాష

పెద్దకడబూరు జూలై 10 ప్రభాతవార్త : పెద్దకడబూరు మండలంలో 20 పంచాయతీల్లో ఇప్పటికీ ఎస్ ఐ ఆర్ సర్వే 76 పూర్తిచేసి వాటిని అప్లోడ్ ఎక్కించడం జరిగిందని ఓటర్ నవరణ గడువు ఇంకా బదు రోజులు మాత్రమే మిగిలి ఉండడంతో సర్వేను వేగవంతం చేసి 100 పూర్తి చేయాలని తాసిల్దార్ వలీ భాష అధికారులకు ఆదేశించారు శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో ఎస్ ఐ ఆర్ సర్వే నేగవంతంగా జరుగుతుందని రెండవ శనివారాలు ఆదివారం కూడా ఎన్యూమరేటర్ కార్యక్రమంలో బి ఎల్ వో లు, అధికారులు తప్పనిసరిగా పనిచేయాలన్నారు మరి ముఖ్యంగా ఓటర్ నవరణ జాబితా బి ఎల్ వో లు వకర్నుంచీగా పేపర్లలో ఎలాంటి తప్పులు లేకుండా తుది జాబితా సిద్ధం చేయాలన్నారు మండలంలో మొత్తం ఓటర్లు 46వేల 526 మంది ఉండగా ఇప్పటికే 34, 654 మంది ఓటర్లకు సంబంధించి సర్వే చేయడం జరిగింది అన్నారు ఇంకా ఎవరైనా దూరప్రాంతాల్లో ఉంటే వారిని రప్పించి సర్వే పూర్తి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కెర్నెయా జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు వీఆర్వో బసవాసి నరసన్న తదితరులు పాల్గొన్నారు



ఎస్.ఐ.ఆర్.నమోదు గడువు పొడిగించాలి

నందికొట్కూర్,జూలై 10,ప్రభాతవార్త: నియోజకవర్గంలో ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు సకాలంలో అందడంలేదని, గడువు దగ్గర పడడంతో ఓటర్లు తీవ్ర ఇబ్బందులు కావున ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్(సర్) కు గడువు పొడిగించాలని బజాజ్ నాథ్ పై కమిటీ సభ్యులు రహీమాన్ పేర్కొన్నారు. దీనిపై శుక్రవారం ఆవాస కమిటీ సభ్యులు తహసీల్దార్ బి.శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఈ నెల 14వ గడువు ముగిసు నందదంతో ఇంకా వేలాలో ఓటర్ల సవరణ చేయాల్సి ఉందని, ఎన్యూమరేషన్ ఫారాలు సైతం అందడంలేదని కావున అలస్యమవుతున్నదని ఎన్నికల కమిషన్ పిటిస్నిందిని దృష్టిలో పెట్టకొని గడువును పొడిగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌బాషా, అయిల్ షేఫ్, అబ్దుల్లా, షేకేష్ తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RASMECC-61058, 2వ అంతస్తు, జాయింట్ షాపింగ్ మాల్ పైన, కళ్యాణదుర్గం రోడ్, అనంతపురము - 515 004.
Ph No : 08554 232444, E-mail: sbi.61058@sbi.co.in

ఇ-వేలం అమ్మకపు ప్రకటన సెక్యూరిటీ ఇంటర్స్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు సంబంధంతో రదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందునమూలంగా తెలియజేయునది ఏమనగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు చెందిన RASMECC, అనంతపురము యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకోబడిన మరియు సదరు బ్యాంకు వద్ద తాకట్టు పెట్టబడిన / ఛార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, ఈ క్రింది కథనాలు మరియు నిమిత్తం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ లాగా", "అన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అనే పరిబంధపై 27-07-2026న విక్రయించడం జరుగుతుంది. 1) తేది 07-07-2026 నాటికి రూ. 38,82,988/- (డబ్బై ఎనిమిది లక్షల పెనభై రెండు వేల తొమ్మిది వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే), 2) తేది 07-07-2026 నాటికి రూ. 3,40,894/- (మూడు లక్షల పెనభై వేల ఎనిమిది వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు 08-07-2026 తేదీ నుండి వర్తించే వర్తీతో ఎంబెడ అనుపంగిక ఖర్చులు, చార్జీలు మొదలైనవి చెల్లించాల్సి ఉంటుంది. ముఖ్యగమనిక : శ్రీమతి వి. విజయలక్ష్మి, భర్త ఆర్.నాగరాజు, డి.నం. 77-40-11-14-A, MS లక్ష్మీనగర్, కల్లూరు, కర్నూలు-518 003. సహ-రుణగ్రహీత : శ్రీ ఆర్. నాగరాజు, తండ్రి ఆర్.సి. భద్రప్పయ్య డి.నం. 2/23, R & B గెస్ట్ హౌస్ పైన, గుల్జార్ పేట, జిల్లా పరిషత్ దగ్గర, అనంతపురం - 515 001.

ఆస్తులకు సంబంధించి కనీస ధర మరియు దీపాజిట్ అర్నాన్స్ మొత్తం ఈ క్రింది విధంగా ఉంటాయి.

రిజర్వు ధర	ఐయాన్ డిపాజిట్ (EMD)	బిడ్ పెంపుదల మొత్తం	ఇ-వేలం తేది మరియు సమయం
రూ. 49,05,000/-	రూ. 4,90,500/-	రూ. 25,000/-	27-07-2026నేడు ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 1-00 గంటల వరకు (5 నిదిషాల అవధితో ఆటో పొడిగింపు)

స్థిరాస్తి వివరాలు మీపైన తెలియని భారం ఉంటే వాటి వివరాలు

కర్నూలు జిల్లా, కల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ మరియు రిజిస్ట్రేషన్ పరిధిలోని సంబిపెట్ల గ్రామం మరియు గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న ఆస్తి వివరాలు సర్వే నంబర్లు 16 & 17, సబ్-డివిజన్ సర్వే నంబర్లు 16/1, 16/2, 16/3, 16/4, 16/5 & 17 లోని ప్లాట్ నంబర్ 1లో గల 175 చదరపు గజాల దీర్ఘిత కలిగిన పైలం మరియు దానిపైన ఉన్న నివాస గృహం రోల్ నంబర్ 120/3-S-B-S-N-P-1లో ఉన్న ఆస్తి. ఈ ఆస్తికి సంబంధించిన రిజిస్ట్రర్డ్ సేల్ డీడ్ దాఖలేజాలో నం. 5194/2024, తేది 21-02-2024 ప్రకారం శ్రీమతి వి.విజయలక్ష్మి భర్త ఆర్.నాగరాజా గారికి సంబిపెట్ల. సదువుకుంటూ తూర్పు ప్లాట్ నం. 2, పడమట ఇతరుల స్థలం, ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: రాజేశ్ వర్మప్రసాద్ గారి స్థలం. కొలతలు తూర్పు వైపున ఉత్తరం-దక్షిణం : 70 అడుగులు, పడమట వైపున ఉత్తరం-దక్షిణం: 70 అడుగులు, ఉత్తరం వైపున తూర్పు-పడమట: 20 అడుగుల 6 అంగుళాలు, దక్షిణం వైపున తూర్పు-పడమట: 24 అడుగుల 6 అంగుళాలు, మొత్తం విస్తీర్ణం: 175 చ.గజాలు. దీనితో పాటు 1256.6 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన R.C.C ఇండ్లు కూడా ఉంది.

వివరాలు www.sbi.co.in/web/sbi - in - the - news/auction-notices మరియు https://baanknet.com హెల్ప్‌లైన్ నం. 8291220220, లేదా ఇ-మెయిల్ ఐడి: support.baank.net@psballiance.com ను సంప్రదించవచ్చు. అలాగే, ఆస్తికి సంబంధించిన ఏవైనా సందేహాల కోసం సోమవారం నుండి శనివారం వరకు పనివేళల్లో టీమ్ మేనేజర్ మొబైల్ నం. 9438652232, ఇ-మెయిల్ ఐడి: sbi.61058@sbi.co.in లేదా మేనేజర్ మొబైల్ నం. 9493571447 లేదా అధీకృత రికవరీ ఏజెన్సీ, మొబైల్ నం. 9492946359 వారిని సంప్రదించవచ్చును.

తేది : 07-07-2026
స్థలం : అనంతపురము

సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RASMECC-61058, 2వ అంతస్తు, జాయింట్ షాపింగ్ మాల్ పైన, కళ్యాణదుర్గం రోడ్, అనంతపురము - 515 004.

Scanned with CamScanner